# నువ్వు - నేను

నన్ను నేను ఆడంబరం చేసుకుని, నీ తేజస్సుపై రంగుల నీడలు పడేట్టు నన్ను నేను అన్ని వేపులా తిప్పుకుంటూ ఉండడం ఇదే నీ మాయ.
నీలో నువ్వు అవధుల్ని కల్పించుకుని విభాగమైన నీ ఆత్మని లక్ష పేర్లతో పిలుచుకుంటావు. నీ ఈ స్వయం కల్పిత విభజనే నేనుగా రూపొందింది.
వివిధ వర్ణయాశ్రువులలో, చిరునవ్వులలో, భయాలలో, ఆశలలో ఆకాశమంతటా ఈ నిశిత స్వరగానం ప్రతిధ్వనిస్తోంది.
తరంగాలు లేస్తున్నాయి. పడుతున్నాయి. కలలు విరిగి, తిరిగి రూపొందుతున్నాయి. నాలో నీ ఆత్మ అపజయం పొందింది.
నువ్వు కల్పించిన ఈ తెరపైన రాత్రింబవళ్ళు అనే కుంచెతో, సంఖ్యాతీతమైనరూపాలు చిత్రితమౌతున్నాయి.
సారంలేని సరళరేఖల్ని త్యజించి, అద్భుతమైన వొంపుల నిగూఢత్వంతో జ్వలిస్తోంది నీ సింహాసనం.
నువ్వూ నేననే మహారూపోత్సవం ఆకాశాన్నంతా ఆచ్ఛాదించింది. నువ్వూ నేననే స్వరమేళవంతో వాయువు పులకరిస్తోంది.
నువ్వూ నేనూ ఆడుకుంటున్న దాకుడుమూతలతో యుగాలు గడుస్తున్నాయి.





## ఆహ్వానము

# యోగిరాజు పాకలపాటి గురువు గారి శతజయంతి (ప్రారంభ) మహోత్సవములు

**తేదీలు : 2010, జూన్ 25, 26 మరియు 27**

**వేదిక : శ్రీ పాకలపాటి గురువు గారి ఆశ్రమము (ఉత్తరవాహిణి)**

**ఫైర్ స్టేషన్ దగ్గర, నర్సీపట్నం, విశాఖపట్నం జిల్లా.**

**-: సంక్షిప్త కార్యక్రమ వివరములు :-**

తేది 25-6-2010 (శుక్రవారం) ఉదయం 6.00 గం॥ల నుండి తేది 26-6-2010 (శనివారం) ఉదయం 6.00 గం॥ల వరకు శ్రీ పాకలపాటి గురువుగారు స్థాపించిన ఆశ్రమవాసులచే నామ సంకీర్తన. అనంతరము శ్రీ పాకలపాటి గురువుగారికి అభిషేకము, షోడశోపచార పూజ, పల్లకీ సేవ, ప్రత్యేక హోమములు, భక్తసమారాధన. సాయంత్రం నగరోత్సవము మొదలైన కార్యక్రమములు.

తేది 27-6-2010 (ఆదివారం) అభిషేకము, షోడశోపచార పూజ, పల్లకీ సేవ అనంతరం శతజయంతి మహోత్సవ ప్రారంభ సభ. ప్రత్యేక ఆహ్వానితులచే ఆధ్యాత్మిక ప్రవచనములు మొదలైన విశేష కార్యక్రమములు నిర్వహించబడును.

అందరికీ ఇదే మా హృదయపూర్వక ఆహ్వానము

**గమనిక:** కార్యక్రమము జరిగే మూడు రోజులు సుదూర ప్రాంతాల నుండి విచ్చేసే భక్తులకు ఉచిత భోజన వసతి ఏర్పాట్లు చేయడమైనది.

ఇట్లు ఆహ్వానకమిటీ
**శ్రీ పాకలపాటి గురువుగారి ఆశ్రమము**, నర్సీపట్నం.

**వివరములకు :**

**శ్రీ వై. రమణ మాస్టారు : 9849431758 శ్రీ జి. ప్రసాద రావు : 9959006624**

**(శ్రీ పాకలపాటి గురువుగారి ఆశ్రమము నర్సీపట్నం - తుని రోడ్డు మార్గములోగల, ఫైర్‌స్టేషన్ దగ్గరనుండి అర కిలోమీటరు దూరములో కలదు)**